మహనీయుల బాటలో ముందుకు సాగాలి

జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ

విశాలాంధ్ర - కాకినాడ : తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేసిన మహనీయుల ఆశయాల బాటలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందు నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ కోరారు. బుధవారం స్థానిక రామారావు పేట, సిబియం స్కూల్ సెంటర్‌లోని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, అడిషనల్ ఎస్పి పి శ్రీనివాస్, కుడా చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, కాకినాడ నగర మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, పలువురు పుర ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. వేడుకలలో తొలుత అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి అతిథులు పూల మాలలు అలంకరించి ఆయన త్యాగనిరతికి కృతజ్ఞతాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఇలక్కియా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ దళం గార్డ్ ఆఫ్ ఆనర్‌తో పతాక వందనం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఘనమైన చరిత్ర, సాహితీ సాంప్రదాయాలు కలిగిన తెలుగు ప్రజలు తమ విశిష్టతలను కాపాడుకుంటూ, ఆత్మగౌరవంతో ఐక్యంగా ముందుకు సాగాలనే ఆశయంతో ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో వినూత్నమైన, ఆదర్శవంతమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అర్హులైన వారందరూ వీటి ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్డిఓ ఈట్ల కిషోర్, డిఎస్పి కె. మురళీకృష్ణారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ జేడి డివి రమణమూర్తి, ఎంహెచ్‌ఓ డాక్టర్ కె. పృథ్వీచరణ్, అర్బన్ తహసీల్దార్ పివి సీతాపతిరావు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : పెద్దాపురం జట్లు లేబర్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధ సంఘం) నెలవారి సమావేశం బుధవారం పెద్దాపురంలోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్దనున్న యూనియన్ కార్యాలయంలో గోకాడ బాబురావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈఎస్ఐ సౌకర్యం కల్పించి తద్వారా మెరుగైన వైద్య సదుపాయం కలిగించాలని ప్రసాద్ అన్నారు. 60 సంవత్సరాలు నిండిన తర్వాత హమాలీ కార్మికులు ఎక్కువగా బరువులు మోయలేరని, హమాలి కార్మికులు అనారోగ్యానికి గురైతే వైద్య ఖర్చులు లక్షల్లో అవుతున్నాయని, అందు నిమిత్తమే వారికి ఈఎస్ఐ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. హమాలీ కార్మికుల కుటుంబాల్లో ఒక్కరికైనా ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బండారు అప్పారావు, కమిటీ సభ్యులు గొర్ల పరదేశి రావు, ఏక ప్రసాద్, బుట్ట త్రిమూర్తులు, రామకృష్ణ శ్రీను, తదితర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే జగనన్న లక్ష్యం

విశాలాంధ్ర - ముమ్మిడివరం : జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని రాయుడు పాలెం సచివాలయ పరిధిలోని 14, 15, 16 వార్డుల ప్రజలకు వైద్య సేవలు అందించారు. మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండటమే సీఎం జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వేటు కూరి బోస్ రాజు, జెడ్పీటీసీ సభ్యులు కుడుపూడి శంకర్రావు, కౌన్సిలర్స్ బొంతు సత్య శ్రీనివాస్, సరిపెల్ల రామకృష్ణంరాజు, మాదాల నాగసత్య మంగ కుమారి, లచ్చిరాజు, దేవరపల్లి ఏడుకొండలు, యేడిద దొరబాబు ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖ, 14, 15, 16, వార్డుల ప్రజలు, వార్డు వాలంటీర్లు, సచివాలయం, నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమలాపురంలో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం 25వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మాన్ని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్య నారాయణ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, వైస్ చైర్మన్ రుద్రరాజు నాని రాజు, వార్డు కౌన్సిలర్ దొంగ నాగ సుధారాణి, కౌన్సిలర్ మట్టపర్తి నాగేంద్ర, కమిషనర్ విఐపి నాయుడు, నాయకులు రెడ్డి సత్యనారాయణ, దొంగ చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ప్రాణ త్యాగానికైనా సిద్ధం

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రాణ త్యాగానికైనా సిద్ధమవుతాం కానీ ప్రభుత్వం పరిహారం చెల్లించే వరకు దీక్ష విరమించేది లేదని జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పాఠంశెట్టి సూర్యచంద్ర హెచ్చరిం చారు. జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద ఉన్న పుష్కర పంపు హౌస్ నుండి నీరు విడుదల చేయకపోవడంతో జగ్గంపేట మండలంలోని పంటలు ఎండి పోయాయి. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సూర్యచంద్ర దంపతులు నిరాహార దీక్ష చేపట్టారు. దీక్షను భగ్నం చేసి ఆసుపత్రికి తరలించినా మరలా జగ్గంపేట మండలం రాజపూడి చేరుకుని రామాలయంలో గుడికి తాళాలు వేసుకుని దీక్ష చేస్తున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖ మంత్రి అంబటి రాంబాబు స్పందించి పంటలు నష్టపోయిన వారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించే వరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. ఈ దీక్షలో సూర్యచంద్ర సతీమణి శ్రీదేవి ఉన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర - గండేపల్లి : అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుంచే కృషి చేయాలని పవర్ గ్రిడ్ సంస్థ డిజీఎం సత్య వర్ధన్ పిలుపునిచ్చారు. సూరంపాలెం పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో అవినీతి అవగాహన వారోత్సవాల్లో భాగంగా ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యార్థులకు "అవినీతి వద్దు దేశానికి కట్టుబడి ఉండండి" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిడిపి చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడితే ఎలా ఫిర్యాదు చేయాలో అవగాహన కల్పించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు ఈ చట్టం వలన గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అనంతరం విద్యార్థులచే అవినీతికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌టివిఎస్ కుమార్ మరియు పవన్ పవర్ గ్రిడ్ అధికారులు ఏహెచ్‌వి కుమార్, జె. కోటేశ్వరరావు, ఏఎస్ఎస్ మూర్తి పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

జిల్లా కలెక్టరు డాక్టర్ మాధవీలత, ఎంపీ భరత్ రామ్

విశాలాంధ్ర -రాజమహేంద్రవరం రూరల్ : తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడటం కోసం తెలుగు ప్రజలకు ఒక రాష్ట్రం ఉండాలనే లక్ష్యంతో దీక్షను చేపట్టి ప్రాణాలను అర్పించిన త్యాగమూర్తి అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములు అని వారిని స్మరించుకోవడం మన కర్తవ్యమని పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ కే. మాధవీలత అన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టరు డాక్టర్ కే.మాధవీలత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలక్టరేట్ స్పందన హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటు చేయాలని పొట్టి శ్రీరాములు రెండు నెలల పాటు ఉపవాసం ఉంటూ దీక్ష చేయగా కేంద్ర ప్రభుత్వం భాషా ప్రయుక్తంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ పి. జగదీష్, జాయింట్ కలెక్టరు ఎన్. తేజ్ భరత్, మున్సిపల్ కమిషనర్ క్. దినేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సి. యస్వంత్‌కుమార్, డిఆర్‌ఓ జి. నరసింహులు, డీసీసీబి చైర్మన్ ఆకుల వీర్రాజు, మాజీ రూడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలరెడ్డి, పర్యాటకశాఖ ప్రాంతీయ సంచాలకులు వి.స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా డంపింగ్ యార్డు

ఐ పంగిడిగ్రామంలో ఉద్రిక్తత

విశాలాంధ్ర-కొవ్వూరు : కొవ్వూరు పట్టణంలో మున్సిపాలిటీ సేకరించిన చెత్తాచెదారాలను మండలం లోని ఐ పంగిడి గ్రామంలో వేయడం వివాదాస్పదంగా మారింది. వివరాల్లోకి వెళితే.. కొవ్వూరు పట్ట ణంలో చెత్తాచెదారాలను వేయడానికి స్థలం లేకపోవడంతో పంగిడి గ్రామంలో చెత్తను వేస్తున్నారు. దీంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేయడంతో తాత్కాలికంగా ఆపివేశారు. తిరిగి బుధవారం ఉదయం చెత్తతో నిండిన లారీలు పంగిడి వెళ్ళాయి. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ ఉప్పులూరి నానాజీ, తెదేపా నాయకులు పొట్రు సిద్దు ఆధ్వర్యంలో గ్రామస్తులు లారీలను అడ్డుకొని ఆందోళన నిర్వహించారు. దీంతో కొవ్వూరు పోలీసులు అక్కడకు చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఒక దశలో ఉప సర్పంచ్ నానాజీ అవసరమైతే గ్రామం కోసం ప్రాణమైన అర్పిస్తాను.. వైకాపాకు రాజీనామా చేస్తాను అనడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. నానాజీ మాట్లాడుతూ గతంలో ఇదేవిధంగా చెత్తను వేస్తుంటే హోంమంత్రి వనిత దృష్టికి తీసుకెళ్లాలని ఆ సమయంలో ఆమె ఇకపై చెత్త వేయరని ఆమె హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా ఆపేసారన్నారు. ఇప్పుడు మరలా చెత్తను వేస్తుంటే అడ్డుకున్నామన్నారు. స్థలం కొనడంలో నాయకులు ప్రజాప్రతి నిధులు అధికారులు కావడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. జగనన్న కాలనీ కోసం లక్షల రూపాయలు వెచ్చించి స్థలాలు కొనుగోలు చేసిన ప్రభుత్వం కొవ్వూరు మున్సిపాలిటీలో చెత్తను వేయడానికి స్థలాన్ని కొనుగోలు చేయకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొవ్వూరు నియోజకవర్గం ప్రాతినిధ్యం వహిస్తూ కొవ్వూరులోనే ఉంటున్న హోం మంత్రి వనిత ఈ సమస్యపై దృష్టి సారిస్తే క్షణాల్లో సమస్య పరిష్కారం అవ్వదా అంటూ సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి స్థలాన్ని కొనుగోలు చేయాలని, లేదా సేకరించాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆధునిక కవిత్వ దిక్సూచి దేవులపల్లి కృష్ణశాస్త్రి

విశాలాంధ్ర - సామర్లకోట : భావ కవితా చక్రవర్తి దేవులపల్లి కృష్ణశాస్త్రి స్వగ్రామం సామర్లకోట మండలం చంద్రంపాలెంలో 126వ జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవులపల్లి కృష్ణశాస్త్రి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సంస్థ కార్యదర్శి శీలా మంతుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి దంపతులు కృష్ణశాస్త్రి విగ్రహాన్ని పూలదండలతో సత్కరించారు. అనంతరం శేషారెడ్డి మాట్లాడుతూ తెలుగు జాతిని తన అద్వితీయమైన కవితా ధారతో కృష్ణశాస్త్రి ఓలలాడించారని, ఆయన రాసిన సినిమా పాటలు నిత్య నూతనమని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కవి, చారిత్రక పరిశోధకులు ర్యాలి ప్రసాద్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవిత్వం, సినీ సాహిత్యం కృష్ణశాస్త్రి చూపిన బాటలోనే నడిచాయని, ఆయన కేవలం కవిగానే కాకుండా సంఘ సంస్కర్తగా దళిత జనోద్ధరణకు శ్రమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీమల భవాని, మండల పరిషత్ కో ఆప్టెడ్ సభ్యుడు మండపాక సురేష్, ట్రస్ట్ సలహాదారుడు దేగల బూరిబాబు, ఫౌండర్ కార్యదర్శి శీలామంతుల శ్రీనివాసరావు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడింగ్ కచ్చితమైన తేదీల్లో తీయాలి

విశాలాంధ్ర - ఉంద్రాజవరం: ఉంద్రాజవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు. సమావేశ ప్రారంభానికి ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని, కార్యాలయ ఆవరణలో ఉన్న పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సమావేశంలో పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు ఆయా గ్రామాల సమస్యలపై అధికారు లను నిలదీశారు. మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ షాజహాన్ మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు భారం లేకుండా తప్పనిసరిగా నెల రోజుల కు మాత్రమే తీయాలన్నారు. నెల రోజులు దాటిన అనంతరం రీడింగ్ తీయడంతో స్లాబ్ మారిపోయి, విద్యుత్ వినియోగదారులకు ఆర్థికంగా అధిక భారం పడుతుందన్నారు. జెడ్పిటిసి నందిగం భాస్కర రామయ్య మాట్లాడుతూ సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశానికి అతిథులుగా హాజరవుతారని, గ్రామ సమస్యలపై ఎంపిటిసి లకు సర్పంచులు సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మండలానికి వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం గ్రాంట్ అయిన నిధుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు

విశాలాంధ్ర - నిడదవోలు : రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించు కొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక దేవాలయాలలో పూజలకు అవసరమయ్యే వివిధ రకాల పూల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కీర్తి ఆంజనేయులు మాట్లాడుతూ మొక్కలు పర్యావరణ పరిరక్షణతో పాటు దేవాలయాలలో నిర్వహించే నిత్య పూజలకు అవసరమయ్యే పూలను ఆలయంలో పెంచే మొక్కలు నుండి పొందవచ్చునన్నారు. అనంతరం అమెరికా లోని టెక్సస్ రాష్టంలో నివసించే ఎన్నారై దంపతులు చెన్నా నాగమణి, శ్రీనివాస్ దంపతుల ఆర్థికసహకారంతో పూల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ పోలదాసు శ్రీనివాస్, రోటరీ అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు, సెక్రటరీ గుంటుపల్లి శివకుమార్, కోశాధికారి కాళ్ళ రాంబాబు, రోటరీ డిస్ట్రిక్ ఎక్సటెన్షన్ చైర్ గోపిరెడ్డి శ్రీనివాస్, కొత్తపల్లి నాగేశ్వరరావు, గొన్నాబత్తుల రామారావు, పొన్నా సుబ్రహ్మణ్యం, పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల ఆకస్మిక తనిఖీ

-సిబ్బంది తీరుపై కమిషనర్ మండిపాటు

-శానిటరీ సెక్రటరీ సస్పెన్షన్, ఇన్‌స్పెక్టర్‌కు షోకాజ్

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు బుధవారం నగరంలో పారిశుద్ధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. 12 సర్కిల్ పరిధిలోని గాంధీనగర్ ప్రాంతంలో పర్యటించిన ఆయన సిబ్బంది పని తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాలలో చెత్త ఎక్కడికక్కడ పేరుకుపోవడాన్ని గుర్తించారు. మరికొన్నిచోట్ల డ్రైనేజీలో చెత్తను తీయకపోవడాన్ని కూడా గమనించారు. అక్కడి సిబ్బంది పనితీరుపై కమిషనర్ మండిపడ్డారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న 41 వ సచివాలయ శానిటరీ సెక్రటరీ కిరణ్‌ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. 12 సర్కిల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవివర్మకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఎంహెచ్‌ఓను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగ నరసింహారావు మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య విభాగం పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించేలా పర్యవేక్షించాల్సిన ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, సంబంధిత సచివాలయ కార్యదర్శులు మరింత బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా పారిశుద్ధ్య విభాగానికి సహకరించాలని, చెత్తను రోడ్ల పైన డ్రైనేజీలలో వేయొద్దని కోరారు.

చంటి కుటుంబానికి మంత్రి పరామర్శ

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం కిత్తనచెరువులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్ ఆర్సిపి సీనియర్ నాయకులు బళ్ళ చంటి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలియజేసిన మంత్రి పినిపే విశ్వరూప్, మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు చెల్లిబొయిన శ్రీనివాసరావు, పినిపే జయరాజ్, ఉటాల రామాంజనేయులు, పేయ్యల రమణ తదితర నాయకులు నివాళులు అర్పించారు.

కిర్లంపూడిలో నూతన పోలీస్ స్టేషన్ ప్రారంభం

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా జగ్గంపేట సర్కిల్ పరిధిలో గల మండల కేంద్రమైన కిర్లంపూడిలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి తానేటి వనిత, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్‌లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ పాత్ర కీలక మన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి శాంతి భద్రతల పరిరక్ష ణకు అధిక ప్రాధా న్యత ఇస్తున్నా రన్నారు. శాంతి భద్రతల పరి రక్షణలో కీలక పాత్ర పోషి స్తున్న పోలీస్ వ్యవస్థను మెరుగు పరిచేం దుకు అనేక చర్యలు తీసు కున్నా రన్నారు. ఈ కార్యక్ర మంలో ఏలూరు రేంజ్ డిఐజి, జివిజి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ తది తరులు పాల్గొ న్నారు.

IN THE COURT OF THE HON'BLE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P. No. 35/2023

Between :
Konala Ananda Reddy, S/o. Venkata Krishna Reddy, Aged 49 Years, Hindu, Occ. Nil, R/o. D.No. 3-17-46/12F, Lakshmi Nagar, Kakinada - 533003. ...Petitioner
and
Premanand Mehta & 28 Others ...Respondents
To, Respondents :
1) **Premanand Mehta,** S/o. Mehta, Aged 43 Yrs., R/o. D.No. 683, Umer Kote, Nabarangpur District, Odisha - 764073.
2) **Vijay Devangan,** S/o. Devangan, Aged 46 Yrs., R/o. D.No. 657, Kondagaon Village, Chattisgarh - 494226.
3) **Pawan Kumar Baghel,** S/o. Baghel, Aged 47 Yrs., R/o. D.No. 209, Bastar Village, Bastar District, Jagdalpur Taluk, Chattisgarh - 494223.
4) **Hari Dwarimall,** S/o. Anand Lal, Aged 43 Yrs., R/o. D.No. 398, Bastar Village, Bastar District, Jagdalpur Taluk, Chattisgarh - 494223.
5) **Sanjit Mundal,** S/o. Mundal, Aged 50 Yrs., R/o. D.No. 198, Umer Kote Village, Nabarangpur District, Odisha - 764073.
6) **Arava Rambabu,** S/o. Trimurthulu, Aged 40 Yrs., R/o. D.No. 3-31, Komarigiri Village, U. Kothapalli Mandal, Kakinada District - 533220.
7) **Ulavala Nageswara Rao,** S/o. Ulavala Kondalarao, Aged 60 Yrs., R/o. D.No. 1-98, Kapula Veedhi, Gorsa Post, U. Kothapalli Mandal, Kakinada - 533450.
8) **Avuthu Sanjeevareddy,** S/o. Avuthu Subbareddy, Aged 62 Yrs., R/o. D.No. 10-87, China Purimi Village, Guntur District - 522313.
9) **Gade Yerram Naidu,** S/o. Rami Naidu, Aged 32 Yrs., R/o. D.No. 2-13, Modugulapeta Post, Santhakavarti Mandal, Srikakulam District, Srikakulam - 532123.
10) **Koushik Pandey,** S/o. Pandey, Aged 36 Yrs., R/o. D.No. 667, Kondagaon Village, Chattisgarh - 494226.
11) **Ganta Chakradhara Rao,** S/o. Ganta Rao, Aged 57 Yrs., R/o. D.No. 2-1-27/A, Near RTC Complex, Tuni Village, Tuni Mandal - 533401.
12) **Nama Veera Venkata Satyanarayana,** S/o. Annavaram, Aged 55 Yrs., R/o. D.No. 4-68/1, Thadipudi Village, Thadipudi, West Godavari District - 534341.
13) **Pyaralal Gupta,** S/o. Gupta, Aged 46 Yrs., R/o. D.No. 428, Karpawand Village, Bastar District, NJ Jagdalpur Taluk, Chattisgarh - 494233.
14) **Pithani Vijayanand Prasad,** S/o. Pithani Yedukondalu, Aged 55 Yrs., R/o. D.No. 8-17, Near Sivalayam, Pithapuram, Pithapuram Mandal - 533450.
15) **Singita Ramachandra Rao,** S/o. Subbarao, D.No. 3-103, Near Ram Kovela Peta, Isukapalli Village, U. Kothapalli Mandal, East Godavari District - 533450.
16) **Golla Ramesh,** S/o. Golla Babu, Aged 30 Yrs., R/o. D.No. 3-69, Tallapudi Village, Annadevarapeta Post, West Godavari District, A.P. - 534341.
17) **Palakamsetti Rambabu,** S/o. Bhima Rao, Aged 45 Yrs., R/o. D.No. 3-78, Gurala Village, Polavaram Mandal, West Godavari District - 534341.
18) **Gangula Nageswara Rao,** S/o. Eswara Rao, Aged 50 Yrs., R/o. D.No. 3-96, Annadevarapeta Village, Annadevarapeta Post, West Godavari District - 534341.
19) **Panchadara Venkateswara Rao,** S/o. Krishna Rao, Aged 55 Yrs., R/o. D.No. 2-103, Gutala Village, Polavaram Mandal, West Godavari District - 534341.
20) **Cheruku Rambabu,** S/o. Ramarao, Aged 45 Yrs., R/o. D.No. 2-119, Gudala Village, Polavaram Mandal, West Godavari District - 534341.
21) **N. Suryarao,** S/o. Lakshmana Rao, Aged 60 Yrs. R/o. D.No. 3-53, Gutala Village, Polavaram Mandal, West Godavari District - 534341.
22) **Peketi Ramakrishna,** S/o. Krishna, D.No. 9-7, Vakadaripeta Village, Thondangi Mandal, Kakinada District - 533408.
23) **Sanjit Mundal,** S/o. Sanjil, Aged 50 Yrs., R/o. D.No. 198, Umer Kote Village, Nabarangpur District, Odisha - 764073.
24) **Anand Devangam,** S/o. Devangam, Aged 30 Yrs., R/o. D.No. 509, Kondagaon Village, Chattisgarh - 494226.
25) **Rajesh Gupta,** S/o. Gupta, Aged 46 Yrs., R/o. D.No. 197, Karpawand Village, Bastar District, Jagadalpur Taluk, Chattisgarh - 494222.
26) **Alla Srinivasa Rao,** S/o. Alla Lakshmi Nancharaiah, D.No. 9-25, Challapalli, Krishna District - 521126.
27) **Doddi Naga Sai Krishna,** S/o. Doddi Chalapathirao, R/o. D.No. 13-2-4, Kaspa Peta, Peddapuram Post, Peddapuram Mandal, Kakinada - 533437.
28) **M. Srinivasa Rao,** S/o. Ananda Rao, D.No. 2-85, Chinna Devara Peta, Kinthalli, Srikakulam - 532168.
29) **Omkar Singh Jaswal,** S/o. Tarsam Jaswal, Aged 65 Yrs., R/o. D.No. 342, Behind Shital Hotel, Ganga Nagar Ward, Jagadalpur, Baster (C.G.) - 494001.
పై నెంబరు పిటీషన్‌లో పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటీషన్ దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషన్‌లో చూపించిన రెస్పాండెంట్లు మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది. 03-11-2023 తేదీన ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
K. SANKU SINGH, Advocate
D.No. 27-5-2, Buddavarapuvari Street,
Masjid Backside, KAKINADA. Cell: 9848164808

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణకై

నవంబర్ 8న విద్యా సంస్థల బంద్

విశాలాంధ్ర - కాకినాడ : కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తి చేయాలని, విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేట్ పరం చేయొద్దని నవంబర్ 8న జరిగే విద్యా సంస్థల బంద్‌ను జయ ప్రదం చేయాలని కాకినాడ జిల్లా కాకినాడ పిఆర్‌జి డిగ్రీ కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్య క్షులు కె. ప్రసన్నకుమార్, ఏఐ వైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి, విద్యార్థి జేఏసీ రాష్ట్ర నాయకులు బుల్ రాజు, పిడిఎస్‌యు జిల్లా నాయకులు సిద్ధు, పిడిఎస్‌యు(వి) ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం. గంగ సూరిబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని గత దశాబ్దంకు పైగా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు జరుగుతున్నా ప్రభుత్వాలు మాత్రం శిలాఫలకాలకే పరిమితం అయ్యాయన్నారు. డిగ్రీలు, ఇంజనీరింగ్, ఎంబిఏ, ఏంసిఏ చదువుకున్న యువత బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌కు వలస వెళుతున్నారని, ఇక్కడ నిర్మాణ దశలో ఆగిపోయిన గతంలోని భారీ పరిశ్రమ పూర్తయితే ఇక్కడ అభివృద్ధి శరవేగంగా జరుగుతుంద న్నారు. నవంబర్ 8న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్‌ను జయప్రదం చేయని కోరారు. ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ నాయకులు, సంజయ్ వాసుదేవ్, ఆదర్శ్ కార్తీక్, కృప, ఏఐవైఎఫ్ నాయకులు, నాని సూరంపూడి, ఎం వీరబాబు, జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

3న జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో నవంబర్ 3వ తేదీన జగనన్నకు చెబుదాం కార్యక్రమం జరుగుతుందని ఎంపిడివో కె.రమేష్ తెలిపారు. ఈ సంద ర్భంగా ఎంపిడివో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో మండల ప్రజలు తమ సమస్యలు నేరుగా ప్రభుత్వం దృష్టికి తీసుకొనివచ్చేందుకు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జిల్లా కలెక్టర్ కె.మాధవీలత ముఖ్య అతిథులుగా వారి ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీన శుక్రవారం ఉదయం 9.30 గంటల నుండి సీతానగరం గ్రామంలోని జి.వి.కె. ఫంక్షన్ హాల్ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులందరు వస్తారని, మండల ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలుపవచ్చు అని అన్నారు.

రూ.41 లక్షల వ్యయంతో తారు రోడ్డు పనులు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి మండలంలోని పెద్దేవం గ్రామ పంచాయతీ పరిధిలో పలు కార్యక్రమాలలో సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావు, వైకాపా నాయకులు తోట రామకృష్ణలు పాల్గొన్నారు. 10వ వార్డు, చిడిపి శివారు పేటలో కొత్తిమీర, ఆకుకూరల రైతుల కోరిక మేరకు 41 లక్షల రూపాయల వ్యయంతో తారు రోడ్డు పనులను చేపట్టినట్లు వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు తోట రామకృష్ణ తెలిపారు. వైఎస్సార్సీపీ కార్యకర్త కొంజర్ల సుబ్బారావు మృతి చెందిన నేపథ్యంలో సర్పంచ్ తీగిరిపల్లి వెంకట్రావుతో పాటు వైకాపా నాయకులు తోట రామకృష్ణ, కుటుంబ సభ్యులను పరామర్శించి, రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రితో మాట్లాడి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చులు మంజూరుకు చేయిస్తామని హామీ ఇచ్చారు.

సి.పి.యస్ ఉద్యోగుల భవిష్యత్తును తాకట్టు పెట్టే జి.వో 116 మాకొద్దు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలని, అప్పటి వరకు సంఘం తరుపున పోరాటం చేస్తామని సి.పి.యస్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి జోడాల వెంకట్ అన్నారు. మేము అధికారంలోకి వస్తే వారంలో సి.పి.యస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలుచేస్తామని మాయ మాటలు చెప్పి ఈ రోజు సీపీస్ ఉద్యోగుల జీతం నుండి దాచిపెట్టనున్న నగదును కార్పొరేట్ శక్తులకు 100%తాకట్టు పెట్టే విధానం ప్రభుత్వం జి.వో.నెంబర్ 116 విడుదల చేసిందని, ఇది ఉద్యోగులకు, ప్రభుత్వానికి ఎంతమాత్రం ప్రయోజనకరం కాదన్నారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, చత్తీస్గడ్, రాజస్థాన్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ లో సి.పి.యస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం దేశంలో ఎక్కడా లేని గ్యారంటీ పెన్షన్ స్కీం అనే గ్యారెంటీ లేని పెన్షన్ విధానం అమలు చేయడం ప్రజాస్వామ్యయుతం కాదన్నారు. జి.పి.యస్‌ను వ్యతిరేకిస్తూ చిత్తూరులో నవంబర్ 19న ఒ.పి.యస్.ఉద్యోగుల ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కావేరి, హిమవర్షిణి

విశాలాంధ్ర - అనపర్తి : జిల్లాస్థాయిలో కొత్తపేటలో జరిగిన యు 17 షూటింగ్ బాల్ పోటీలో పొలమూరుకు చెందిన కె. కావేరి (10వ తరగతి) అనంతపురంలో రాష్ట్రస్థాయిలో జరిగే పోటీకి ఎంపికైనట్లు ప్రధా నోపాధ్యాయురాలు ఆర్. విజయదుర్గ, పిడి ఎస్ఎస్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇరువురు విలేకరులతో మాట్లాడుతూ సత్తి వీర్రాఘవరెడ్డి లక్ష్మీనరసయ్యమ్మ హైస్కూల్ విద్యార్థులు ఆత్రేయపురంలో జరిగిన బాలికల యు - 14 జిల్లా స్థాయి నెట్ బాల్ లో కె. హిమ వర్షిణి విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఎస్ఎంసి చైర్మన్ ఎస్ రామారెడ్డి,ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి,కె సత్తి రెడ్డి, పి సురేష్ కుమార్, పి. బలరామారెడ్డి, కె. వీర్రాఘవరెడ్డి, డి. నారాయణ రెడ్డి, చందు అభినందించారు.

సారా విక్రయాలపై ఎస్ఇబి దాడులు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : ఎస్.ఈ.బి అధికారులు తాళ్ళపూడి మండలం పోచవరంలో సారా విక్రయాలు జరిపిన దాడుల్లో ఓ పాత ముద్దాయి మట్టపర్తి పుల్లారావును అరెస్ట్ చేసినట్లు ఎస్.ఈ.బి అధికారులు తెలిపారు. అతని వద్ద నుండి 10 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నట్లు, పుల్లారావు ను కోర్ట్ కు హాజరు పరిచినట్లు కొవ్వూరు సి.ఐ వి.టి.సత్య నారాయణ తెలిపారు. ఎస్సై బసంతి, సిబ్బంది పద్మారావు పాల్గొన్నారు.

సర్పంచ్ ఊర్మిళాదేవి 10 వేల పెన్షన్ అందజేత

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామ పంచాయతీ పరిధిలో చింతలపూడి సుబ్బు లక్ష్మి (62) డయాలసిస్ పేషంట్‌కు 10 వేలు రూపాయల పెన్షన్‌ను గ్రామ సర్పంచ్ సలాది ఊర్మిళ దేవి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి గ్రామ కమిటి అధ్యక్షుడు సలాది సతీష్, ఉప్పలగుప్తం ఎంపీడీవో కెవి ప్రసాద్, సెక్రటరీ దాసరి కృష్ణాజి, పుత్సల ఏసు, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధాన్ని వ్యతిరేకిద్దాం

విశాలాంధ్ర-తణుకు: పలస్తీనా - ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్న యుద్ధం మహిళలు, చిన్నారుల వంటి సాధారణ ప్రజల మరణాలకు దారితీయడం ఆందోళన కలిగించే విషయమని సామాజిక న్యాయపోరాట సమితి సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడింది. స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సామాజిక న్యాయపోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పేరూరి మురళీకుమార్ అధ్యక్షత వహించారు. ఈ యుద్ధాన్ని ఇప్పటికే ప్రచారంలో ఉన్న అంశాలపై కాకుండా మరింత సునిశితంగా పరిశీలించాలని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సామాజికవేత్త డివివిఎస్ వర్మ అన్నారు. గాజాపై ఇజ్రాయిల్ ప్రతిరోజూ బాంబు దాడులతో విరుచుకు పడుతూ వేలాది మంది మహిళల్ని , చిన్నారులను బలి తీసుకుంటున్న విషయం చూస్తూనే ఉన్నామని, మరోవైపు సామ్రాజ్యవాద శక్తులన్నీ ఏకమై ఇజ్రాయిల్ పక్షం వహించి పాలస్తీనా అరబ్ జాతిని అంతమొందించే దిశగా యుద్ధాన్ని ఎగదోయడాన్ని ప్రజాస్వామికవాదులంతా ఖండించి పాలస్తీనా స్వతంత్ర పోరాటాన్ని సమర్ధించాలని వర్మ కోరారు. ఈ సందర్భంగా జరిగిన చర్చాకార్యక్రమంలో రెండు దేశాల మధ్య నెలకొన్న చారిత్రక అంశాలపైన, అంతర్జాతీయ రాజకీయ ప్రభావాలపైన పాల్గొన్న ప్రతినిధులు లోతైన చర్చ జరిపారు. సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి దక్షిణామూర్తి, సిపిఎం జిల్లా కార్యదర్శి పి. వి. ప్రతాప్, పౌరహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి కౌరు వెంకటేశ్వర్లు , ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునుస్వామి , రిటైర్డ్ సబ్ రిజిస్ట్రార్ నీలం మాల్యాద్రి, సామాజిక న్యాయపోరాట సమితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు గొల్లపల్లి అంబేద్కర్ , దళితనేత గొల్లపల్లి వివేకానంద , న్యాయవాది పొట్ల సురేష్ , విద్యార్థి నాయకులు శ్యామ్, మణిబాబు, కార్యకర్తలు గుండే శేఖర్ , మెడికల్ రిప్రజంటేటివ్ శివ ఇంకా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్లను ఉపేక్షించేది లేదు

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో ఆమోదం పొందిన లేఔట్లను ప్రజల పరిశీలన నిమిత్తం జిల్లా వెబ్ సైట్‌లో ఉంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులు, డిపిఓ, జిల్లాలోని మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమై లేవట్లపై సమీక్షించారు. అక్రమ లేఔట్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదన్నారు. ఆగస్టు 31, 2019 నాటికి ఉన్న లేఔట్లలో అనుమతి పొందినవి, అనుమతి లేనివి, ఎల్.ఆర్ స్కిన్ కింద క్రమబద్ధీకరించుటకు అనువుగా ఉన్న వాటి సమాచారాన్ని పక్కాగా సమర్పించాలన్నారు. అనుమతి పొందిన లేఔట్లను గ్రామాల వారీగా ప్రజలు పరిశీలించుకునేందుకు అనువుగా జిల్లా వెబ్‌సైట్లో ఉంచాలన్నారు. అర్బన్ టౌన్ ప్లాన్ లాగా గ్రామాల్లో ప్లాన్ లేదని, సమిత్వ గ్రామ కంఠము సంబంధించి సర్వేలో విలేజ్ ప్లాన్‌లో డ్రెయిన్లు, రోడ్లు అప్రూవ్ చేయాల్సి ఉందన్నారు. .ఈ సమావేశంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ విసి చంద్రశేఖర్, ప్లానింగ్ ఆఫీసర్ సురేఖ, డిపిఓ జీవీకే మల్లికార్జునరావు, భీమవరం టౌన్ ప్లానింగ్ అధికారి గౌర్, తణుకు, పాలకొల్లు, నరసాపురం, ఆకివీడు, తాడేపల్లిగూడెం టౌన్ ప్లానింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించకపోయినా... రామకోటయ్య స్పందించారు

విశాలాంధ్ర-చాట్రాయి: స్పందనలో పెట్టుకున్న అర్జీకి ప్రభుత్వం స్పందించకపోయినా రామకోటయ్య స్పందించి వేలాది రూపాయల విలువైన మందులను తన ఇంటికి పంపించారని వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల నాయకులు కొమ్ము ఆనందం కొనియాడారు. బుధవారం చాట్రాయి మండలం చిన్నంపేట గ్రామంలోని కొమ్ము ఆనందం నివాసానికి నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య విలువైన వేలాది రూపాయల మందులను పంపించారు. ఈ సందర్భంగా కొమ్ము ఆనందం భార్యనిర్మలతో కలిసి మాట్లాడుతూ ప్యాంక్రియాస్ గ్రంధిని శస్త్ర చికిత్స ద్వారా తనకు తీసివేశారని తెలిపారు. ప్రతినెలా మందులు ఎనిమిది వేల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తీవ్రమైన అనారోగ్యంతో ఉన్న తాను ఏమీ పని చేయలేని పరిస్థితిలో స్పందనలో ప్రభుత్వానికి అర్జీ పెట్టుకున్నానని తెలిపారు. నరసింహారావు పాలెం మాజీ ఎంపీటీసీ అత్తునూరి సుబ్బారెడ్డి, ద్రోణంరాజు శ్రీనివాసరావు. సుందర్ రావు, కొమ్ము సుజన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జువ్వలపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-కాళ్ళ : పేదలకు ప్రభుత్వ పథకాలు అందాలంటే మళ్లీ జగన్ ముఖ్యమంత్రి అవ్వాలని ఉండి నియోజకవర్గం వైసిపి పార్టీ కన్వీనర్ పివిఎల్. నరసింహ రాజు అన్నారు. మండలంలోని జువ్వలపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతి ఇంటిని దర్శించి, వారికి వస్తున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. రానివారికి త్వరలోనే పథకాలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు డ్రైనేజ్ డ్రైనేజ్ సమస్యను ఆయన దృష్టికి తీసుకురాగా సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు కృష్ణంరాజు, పి.సోమేశ్వరరావు, కే లక్ష్మీపతి రాజు, పి విశ్వనాథరాజు,ముదిండి సురేష్, రాజు మీసాల శ్రీనివాస్, గుర్రం జార్జ్ బెన హర్,బాదనపు కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర - లింగపాలెం : తెదేపా అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ ధర్మాజీగూడెంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పాతూరి శ్రీనివాస్(స్వామి) ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేశారు. ఆలయంలో పూజలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టెలు పంచారు. బెయిల్‌పై వచ్చిన చంద్రబాబు ఆరోగ్యం బాగుండాలని కోరుతూ ఆయనపై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెరువుగట్టు రామ్మోహన్, గజ్జే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

9న ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం విద్యా రంగం చరిత్రలో ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలకు ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని వేలాది మంది విద్యార్థులను జాతికి అందించిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. నవంబర్ 9న జరిగే ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాల స్వర్ణోత్సవ ఆహ్వాన పత్రికలను బుధవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వసుధ ఫౌండేషన్ నిర్వాహకులు ఇందుకూరి ప్రసాదరాజు, మానవత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వి.బి.వెంకట పతిరాజు, శ్రీవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలతో పాటు రాజారామ్ మోహన్‌రాయ్ ద్విశత జయంతి వేడుకలు జరుపుతున్నామన్నారు. విధాన పరిషత్ చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాసరావు, పలువురు మంత్రులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, భీమవరం ఆర్డీఓ కె.శ్రీనివాసరాజు, ఉయ్యూరు ఆర్డీఓ దాసి రాజు, రాజమండ్రి డాక్టర్ ఆర్జేడీ చప్పిడి కృష్ణ, మున్సిపల్ కమీషనర్ ఎం.శ్యామల అతిథులుగా విచ్చేసి తమ సందేశాలిస్తారని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీకాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద్ స్వామి, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నోట్: యాడ్ ప్రయార్టీ పిడిఎఫ్ లో ప్రచురించగలరు

రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ

విశాలాంధ్ర -భీమవరం: రాజ్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజకుమార్ జన్మదినం పురస్కరించుకుని పలువురు పేద మహిళలకు కుట్టు మిషన్లు, వెయ్యి రూపాయల నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంట సుందర్ కుమార్ మాట్లాడుతూ రాజ్ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు లక్షలాది రూపాయలతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, వీటి ద్వారా వేలాదిమంది ఆర్థిక స్వావలంబన సాధించడం గొప్ప విషయమన్నారు. రాజ్ ట్రస్ట్ అందిస్తున్న స్ఫూర్తితో మరింత మంది సాధికారత సాధించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టెం శుభాకర్, సాదే మహేష్, జి.డి.కరుణాకర్, దాసరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వన్నెపూడి కళాకారుడికి జాతీయస్థాయి నాటక పోటీల్లో తృతీయ బహుమతి

విశాలాంధ్ర - గొల్లప్రోలు : తెనాలిలోని తెనాలి రామకృష్ణ కళా ప్రాంగణంలో వేద గంగోత్రి ఫౌండేషన్ కళల కాణాచి వారి ఆధ్వర్యంలో వీణా అవార్డులకు జాతీయస్థాయిలో 38 పౌరాణిక పద్య నాటక పోటీలను నిర్వహించగా, కాకినాడకు చెందిన శ్రీ కుమారారామ భీమేశ్వర నాట్యమండలి ప్రదర్శించిన నర్తనశాల పద్య నాటకానికి జాతీయస్థాయిలో తృతీయ బహుమతి లభించింది. శంఖవరానికి చెందిన కీర్తిశేషులు కాళ్ళూరి రామారావు దర్శకత్వం వహించగా షేక్ అమీర్ ఈ నాటకంలో అర్జునుడు, బృహన్నల పాత్ర పోషించిన వన్నెపూడికి చెందిన కళాకారుడు పొలమూరు సీతా రామకృష్ణ, అమీర్, కోదండరావు సంయుక్తంగా సంస్థ తరఫున ప్రముఖ సినీ రచయిత బుర్ర సాయి మాధవ్ చేతుల మీదుగా తృతీయ బహుమతి స్వీకరించారు. జాతీయ స్థాయిలో ప్రదర్శింపబడిన నర్తనశాల నాటకంలో అర్జునుడు, బృహన్న పాత్రలలో నటించి ఉత్తమ ప్రతిభ కనబరిచినందున వన్నెపూడి గ్రామ ప్రజలు, సంస్థ తరఫున తృతీయ బహుమతి స్వీకరించిన పొల్లమూరి రామకృష్ణను పలువురు అభినందించారు.

ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

విశాలాంధ్ర-భీమవరం టౌన్ : పశ్చిమ గోదావరి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం జిల్లా ఎస్‌పి యు.వి రవి ప్రకాష్ అమర జీవి శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ నవంబరు 1వ తేదీగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పడినట్లు, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోయి 1953, అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రం అవతరించగా, 1956 నవంబర్ 1న హైదరాబాద్ రాష్ట్రం విలీనం కావడంతో ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్ర ప్రదేశ్ గా మారిందన్నారు.దేశంలో తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్ పి అడ్మిన్ ఏవి సుబ్బరాజు, ఏ ఆర్ డీఎస్ పి సత్యనారాయణ, ఆర్ ఐ లు, ఎస్ ఐ లు, ఎస్ బి, డి సి ఆర్ బి, డి పి ఓ స్టాఫ్ ఇతర సిబ్బంది పాల్గొని శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు.

కొయ్యలగూడెంలో : ఆంధ్ర రాష్ట్రం కోసం అమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణ త్యాగమర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బొమ్మ బాబు, మాటూరు చంటి, గౌరీ శంకర్రావు,సురేష్,పాల్గొన్నారు.

నరసాపురంలో: ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత అంబరీష్ అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఆర్డీవో అచ్యుత అంబరీష్, సిబ్బంది, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటుకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆయన మహాత్మా గాంధీ బోధించిన సత్యము అహింస హరి జనోద్ధన అనే ఆశయాల కొరకు కృషి చేసిన మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవో నాగార్జున, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగపాలెంలో: రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని స్మరిస్తూ ఈయనకు నివాళులర్పించారు. లింగపాలెం తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, ఎంపిడిఓ ఆశీర్వాదం పూలమాలలు వేసి నివాళులర్పించి ఈయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముదినేపల్లిలో : తెలుగు రాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో పి మల్లేశ్వరి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో వెలుగు, ఎంపీడీవో కార్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ 1956 నవంబర్ 1న తెలుగు రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితమే తెలుగు భాషా ప్రయుక్త రాష్ట్రానికి అంకురార్పణ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి దూలం లక్ష్మీనారాయణ , జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, కార్యదర్శులు జి. రమేష్, శ్యాంసుందర్, వెలుగు సిసిలు కల్పన, నాగలక్ష్మి, పెయ్యేరు ఉప సర్పంచ్ దివి సతీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన సరుకులు పక్కదారి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనం పథకాన్ని కొందరు కాసులకు కక్కుర్తి పడి దుర్వినియోగం చేస్తున్నారు.జంగారెడ్డిగూడెం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు ప్రతీ రోజు పిల్లలకు పెట్టాల్సిన గుడ్లు, వేరుశనగ చిక్కిలు,బియ్యం,రాగిపిండి మొదలైన సరుకులను పక్కదారి పట్టిస్తున్నారని తెలుసుకున్న పాఠశాల పేరెంట్స్ కమిటీ మంగళవారం సాయంత్రం పాఠశాల వెనుక ఉన్న గోడ సందులో దాచి ఉంచడం గమనించి మీడియాకు సమాచారం ఇచ్చారు. డి వై ఈ ఓ రామన్న దొర బుధవారం పాఠశాలలో విచారణ చేపట్టారు.విచారణలో పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.మంగళవారం వెయ్యి మంది పిల్లలు పాఠశాలకు హాజరైతే 750 మందికి పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిన్నట్లు ఆన్ లైన్ లో నమోదు చేసినట్లు గుర్తించారు.కానీ భోజనం తిన్నది మాత్రం సుమారు 270 మంది మాత్రమే అని అధికారులు ఖంగు తిన్నారు.అంటే ప్రతీ రోజు సుమారు 500 మందికి పైగా విద్యార్థులు భోజనం చెయ్యకపోయినా చేసినట్లు నమోదు చేసి ఆ సరుకులను పక్క దారి పట్టిస్తున్నట్లు విచారణలో గుర్తించారు.మధ్యాహ్న భోజనం రుచికరంగా లేకపోవడంతో విద్యార్థులు ఇంటి దగ్గరి నుండి క్యారియర్ లు తెచ్చుకుంటున్నారని అధికారులు గుర్తించారు.ప్రధానోపాధ్యాయురాలు మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు కలిసి ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని పేరెంట్స్ కమిటీ సభ్యులు విచారణ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.ఈ విషయాలన్నీ జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని అధికారులు తెలిపారు. ఈ విచారణలో మండల విద్యాశాఖ అధికారులు బి.రాముడు,రాములు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఆర్యవైశ్య నాయకుల నివాళులు

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములుకి వైశ్య యువ నాయకులు కాళ్లకూరి గోపికృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా అవతరించడానికి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం వెలకట్టలేనిదన్నారు. 52 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రం సాధించేవరకు ఒంటరిగా అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఇప్పటికైనా ఆ త్యాగనిరతిని గుర్తించి పొట్టి శ్రీరాములుకి భారతరత్న ఇవ్వాలని కాళ్ళకూరి గోపికృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం ఆర్యవైశ్య పెద్దలు బచ్చు ప్రభాకర్, సుగ్గు ప్రసాద్, పచ్చిగోళ్ళ నాగరాజు, పచ్చిగోళ్ళ నర్సిబాబు, గ్రంధి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జగ్గంపేటలో : ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించిన అమరజీవి, మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని వైసిపి సీనియర్ నేత, కాకినాడ జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలోను, జగ్గంపేట పంచాయతీ కార్యాలయంలోను పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఆంధ్రులకు ప్రాత, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు శ్రీరాములు కారణ భూతుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వసంత్ కుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కరపలో : కరప మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా జరుపుకున్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ పొన్నమండ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతిని కార్యాలయ సిబ్బందితో ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె. అప్పారావు ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బందితో కలిసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ అనిల్, ఆర్ఐ మాసరావు, సర్వేయర్ రామకృష్ణ వీఆర్వోలు తదితరులు పాల్గొనగా, మండల పరిషత్ సూపరింటెండెంట్ గుత్తుల భీమ శంకర్, సురేష్, రాయుడు, నగేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురంలో: మండల కేంద్రంలోని ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అమర జీవి పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి ఎంపిడిఓ నాతి బుజ్జి, జెడ్పీటీసీ సభ్యులు, బోణం సాయిబాబా, ఆప్కాస్ డైరక్టర్, కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్, కనుమూరి శ్రీనివాసరాజు, యంపిటిసి సభ్యులు చిలువూరి నాగ రామ సత్యనారాయణ రాజు, సల్లపూడి కుమారి, తూము రామ కృష్ణ చక్రధర కాశీ విశ్వనాధం, పేరవరం గ్రామ సర్పంచ్ గంటి విజయ భారతి నాగేశ్వరరావు మండల పరిషత్ పరిపాలనాధికారి టివి సురేంద్ర రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాతి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవి అని మహా పురుషుడు, భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడు అని మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, సూర్యనారాయణ రాజు, త్రిమూర్తులు, మరియు దావీదు పాల్గొన్నారు.

డిగ్రీ నాల్గో సెమిస్టర్ ఫలితాల్లో దీప్తి ప్రభంజనం

ఎలక్ట్రానిక్స్‌లో 100% ఉత్తీర్ణతతో ఉమ్మడి తూర్పుగోదావరిలో ఫస్ట్

విశాలాంధ్ర - మామిడికుదురు : ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నూతనంగా ప్రవేశ పెట్టిన ఆంగ్లమధ్యమం విద్యా విధానంలో తొలి బ్యాచ్‌కు చెందిన నాల్గో సెమిస్టరు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డివివి సత్యనారాయణ చెప్పారు. రాజమహేంద్రవరం ఆదికవి నన్నయ విద్యాలయం మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో తమ విద్యార్థులు కోనసీమలోనే అగ్ర స్థానంలో నిలిచారన్నారు. బీఎస్సీ ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఉమ్మడి తూర్పు గోదావరిలోనే అత్యుత్తమంగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచారని చెప్పారు. నేటి సాంకేతిక రంగంలో ఎలక్ట్రానిక్స్‌లో ప్రాధాన్యత సంతరించుకున్న మైక్రో ప్రాసెసర్, మైక్రో కంట్రోలర్ విభాగంలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాటుగా 10/10 గ్రేడ్ సాధించారని వివరించారు. బీఎస్సీ (బీజెడ్సీ) విభాగానికి చెందిన గుబ్బల మౌనిక 9.9 గ్రేడ్ పాయింట్లతో ప్రథమ స్థానంలో నిలిచింది అన్నారు. బీఎస్సీ (ఎంపీసీఎస్) విభాగానికి చెందిన విద్యార్థినులు నార్ని వందన లీలా దుర్గ, గూటం దివ్య 9.8 గ్రేడ్ పాయింట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారని చెప్పారు. అలాగే బీఎస్సీ ఎంపీసీఎస్ విద్యార్థులు కదలి రాజశ్రీ, మొల్లేటి తేజస్వి, నిషాత్ ఫాతిమా, చెల్లుబోయిన హారిక 9.7 గ్రేడ్ పాయింట్లతో తృతీయ స్థానంలో ఉన్నారన్నారు. అలాగే ఎలక్ట్రానిక్స్ విభాగం నుంచి తిరుమాని నాని 9.6 గ్రేడ్‌తో, బీకామ్ నుంచి బొలిశెట్టి సుజాత 9.5 గ్రేడ్ తో, బీబీఏ నుంచి సీహెచ్. దివ్య శ్రీ 9.5 గ్రేడ్‌తో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. వీరితో పాటుగా మరో 37 మంది 9గ్రేడ్ పాయింట్లు దాటి మార్కులు పొందారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ గ్రేడ్ పాయింట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన అధ్యాపకులకు కూడా ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా సబ్జెక్టుల విభాగాధిపతులు మోకా రంగారావు, వాసంశెట్టి నాగరాజు, కోడూరి వెంకటేష్, యాలంగి రవికుమార్, డాక్టర్ వైవిఎస్ ప్రసాద్, బి. సృజన, ఎస్. పూర్ణశ్రీ, రాధ, వనిమిశెట్టి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

విశాలాంధ్ర - రావులపాలెం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రావులపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ తాడేపల్లి నాగమణి మరియు ఉప సర్పంచ్ గొలుగూరి ముని రెడ్డి ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం ఎంపిటీసి సభ్యులు కోట విజయ్ కుమారి సత్తిబాబు, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ముద్దుల సోమరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ ఆవిర్భావ దినం సందర్భంగా పట్నంలోని కోట్ల వారి జంక్షన్ వద్ద ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పలువురు ఆర్యవైశ్య నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ముద్దుల సత్యనారాయణ పలివేటి ప్రసాద్ కోట్ల రాఘవ కాకి అనిల్, సత్యవరపు గుర్నాథ్ తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో:గోకవరంలోని శ్రీ వాసవి ఆర్య సేవా సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద ఉన్న అమరజీ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అవతరణ కు 58 రోజులు ఆమరణ చేసి తెలుగు రాష్ట్ర అవతరణకు కృషి చేసిన అమరజీవి ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నానాజీ, సంఘ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో : ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం నిర్వహించారు.బుధవారం దేవరపల్లి తహసీల్దార్ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తహసీల్దార్ రామకృష్ణ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎమ్మెస్ శ్రీనివాస్, కృష్ణ కిషోర్, కాళ్ల వెంకన్న బాబు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెరవలిలో : నవంబర్ 1వతేదీ ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పెరవలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల అధ్యక్షులు కార్చెర్ల సీత రామ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ఎనలేని త్యాగాలను కొనియాడారు. ఈకార్యక్రమంలో పంచాయతీల విస్తరణ అధికారి వెంకట రమణ, పి ఆర్ ఏ ఈ కె. శ్రీ రామచంద్రారెడ్డి, యం ఈ ఓ యస్. సూరజన్, మండల పరిషత్ సిబ్బంది,యన్ ఆర్ ఇ జి యస్ సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకున్న తెదేపా అభిమాని

విశాలాంధ్ర -కొవ్వూరు : తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో హర్షిస్తూ కొవ్వూరుకు చెందిన చంద్రబాబు అభిమాని కాగిత రఘు ఆంజనేయ స్వామి ఆలయం వద్ద తల నీలాలు నుంచి ముక్కు చెల్లించుకున్నాడు.. 52 రోజులు క్రితం చంద్రబాబు అరెస్టు అయినప్పుడు అభిమాని రఘు చంద్రబాబు నాయుడు సురక్షితంగా జైలు నుండి బయటకు వస్తే తలనీలాలు సమర్పిస్తానని మొక్కుకున్నాడు.. ఈ సందర్భంగా చంద్రబాబు అభిమాని కాగిత రఘు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయినప్పుడు ప్రతి ఒక్కరూ బెయిల్ మీద సురక్షితంగా ఆయన బయటకు రావాలని కోరుకున్నారని, అందులో భాగంగానే తలనీలాలు ఇస్తానని మొక్కుకున్నట్లు రఘు అన్నారు.. కొవ్వూరు నియోజకవర్గం లో అనేక నిరసన కార్యక్రమాలుద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ చౌదరి, కంట మని రామకృష్ణ ఆధ్వర్యంలో చేశామని రఘు అన్నారు.

టిడిపి జనసేన సంయుక్తంగా ప్రచారం

విశాలాంధ్ర - కరప : కరప మండలం కొంగుడు గ్రామంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, జనసేన పిఏసి సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు తెలియజేశారు. వచ్చే 2024 ఎన్నికలలో జనసేన టిడిపి పార్టీ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో వైసీపీ పాలనకు చమర గీతం పాడాలని పిల్లి సత్యనారాయణమూర్తి, పంతం నానాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆట్ల గోవిందు, కోటగిరి మహేంద్ర బాబు, గండి వెంకటేశ్వరరావు, పులపకూర శుభ మహేష్, పంపన కన్నారావు, గుళ్ళపల్లి శ్రీనివాసరావు, ప్రకాష్ గౌడ్, బొజ్జ భవాని, జనసేన నాయకులు బందారు మురళి, నక్క గోవిందు, వీరబాబు వీరభద్రరావు, ముత్యాలరావు, శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

నాని, ఆర్జీవీ, సంయుక్త మీనన్‌లతో జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ పార్ట్-2

విశాలాంధ్ర-రాజమండ్రి: తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదాన్ని అందించేందుకు ఎల్లవేళలా కృషిచేసే ఛానల్ జీ తెలుగు. నటీనటుల ప్రతిభను ప్రోత్సహించేందుకు 2023 సంవత్సరానికి గానూ ఇటీవలే టాలీవుడ్ ప్రముఖ తారలు, బుల్లితెర నటీనటుల మధ్య అంగరంగ వైభవంగా జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ఉత్సవాన్ని నిర్వహించిందని ఆ ఛానెల్ ప్రతినిధి చెప్పారు. మహిళల ప్రాధాన్యత ఇనుమడించేలా ప్రత్యేకమైన పింక్ కార్పెట్, జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రధానోత్సవం పార్ట్- 1 ప్రేక్షకులను అలరించిందని, ఇక, ఈ మెగా ఈవెంట్ పార్ట్-2ను ఈ ఆదివారం ప్రేక్షకుల ముందుకు తెచ్చేందుకు సిద్ధమైందన్నారు. ఆకట్టుకునే ప్రదర్శనలు, హృదయాన్ని తాకే క్షణాలు, మరపురాని అనుభవాలతో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మ గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ఎనర్జిటిక్ యాంకర్స్ అయిన ప్రదీప్ మాచిరాజు-రష్మీ గౌతమ్ వ్యాఖ్యాతలుగా వ్యవహరించారన్నారు. ఈ నెల 5 ఆదివారం సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో ప్రసారం అవుతుందని చెప్పారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర - పిఠాపురం : మాజీ ఎమ్మెల్యే వర్మ ఆధ్వర్యంలో మండలంలోని విరవాడ గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ, బాబుతో నేను మరియు మన ఇంటికి మన వర్మ - ఆశీర్వదిద్దాం కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారుల్లో ఉండగా ఈ విరవాడ గ్రామంలో 5 కోట్ల రూపాయలతో తాను అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. అయితే ఇక్కడ ఇంకా 78 లక్షల రూపాయలతో వెయ్యవలసిన రోడ్లు పెండింగ్లో ఉండిపోయాయని, తమ ప్రభుత్వంలో విడుదల చేసిన నిధులు ఎక్కడికి మళ్ళించారో గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుఖమల్ల గంగాధర్ రావు, బర్ల అప్పారావు, గ్రామ తెలుగుదేశం పార్టీ శ్రేణులు కోలా చిన్న, కోలా రాజు, కంద శేషగిరి, కంద అప్పారావు, నాము శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.